

# తాబేటుగాడు

జి.వి.ఎస్.నాగేశ్వరరావు

"ఎ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫర్ ఎవర్"

నా బెడ్‌రూమ్‌నలంకరించిన సుందరీమణి తైలవర్ణ చిత్రం కింద కనబడే ఈ ఆంగ్లాక్షరాలు. నా మనసులోని భావనకు అచ్చమైన ప్రతిరూపాలు. ప్రతిరోజూ ఒక్కసారైనా నేను ఆ చిత్రాన్ని కొన్ని నిముషాల పాటు తదేకంగా చూస్తుంటాను. చిత్రకారుడి అద్భుత నైపుణ్యానికి అభినందనలని అర్పిస్తూనే. ఆ చిత్రరూపానికి స్ఫూర్తినిచ్చిన అందాల రాశిని కన్నులారా ఒక్కసారైనా చూడగలిగితే జన్మధన్యమైనట్టే కదూ! అనుకొంటూ ఉంటాను.

నాకు సౌందర్యమంటే ఆరాధనాభావం అని అనుకొంటూ ఉంటానుగానీ నిజానికి పిచ్చి.

అంతా అందంగా ఉండాలి. అన్నీ కంటికింపుగా కనబడాలి. అందవిహీనమేదైనా సరే చివరికి టోయ్‌లెట్ బ్రష్ కూడా. నా ఇంట్లో ఉండేందుకు వీలు లేదు. ఇది నా అభిరుచి.

నేను చాలా అందంగా ఉంటానని అందరూ అంటుంటారు. "అజానుబాహుడ"నీ "స్ఫురద్రూపి" అనీ ముఖం మీదనే మిత్రులు, బంధువులు పదేపదే పొగుడుతుంటే లోలోపలే ఉబ్బి తబ్బిబ్బయిపోతూ అందాన్ని అలా పది

కాలాలపాటు కాపాడేందుకు పడరాని పాట్లన్నీ పడుతుంటాను.

అదృష్టవశాత్తూ నా భార్య కూడా మంచి అందగత్తె. కాకపోయుంటే అసలు నా ఇంట్లో ఆమెకి స్థానముండేది కాదు కదా?!

పెళ్ళయిన తర్వాత నుండీ, అందరూ "మేడ్ ఫర్ ఈచ్ అదర్" అంటూ అభినందించడం నాకు మరింత ఆనందాన్ని కలిగించేది.

నా సౌందర్యాభిలాషను తెలుసుకునే ఏమో దేవుడు కూడా నాకో అందమైన కొడుకును ప్రసాదించాడు.

ఒక టీ.వీ. ఛానెల్‌వాళ్ళు నిర్వహించిన "అందాల జంట" పోటీలో ప్రథమ బహుమతిని సైతం గెల్చుకొని, "అందమె ఆనందం ఆనందమె జీవిత మకరందం" అని పాడుకొంటూ కాలాన్ని గడిపేస్తున్నాను.

ఒక రోజు ఉదయం ఇంటి ముందర గార్డెన్‌లో పూల మొక్కలకి నేను నీళ్ళు పెడుతున్నాను. గేటు దగ్గర నుంచొని పింకీగాడు వచ్చే పోయేవాళ్ళని చూస్తున్నాడు. వాడు ఉన్నట్టుండి గట్టిగా అరిచాడు "నాన్నా నాన్నా తాబేలుగాడు చూడు" అని.

అదే నేను మొదటిసారి వాణ్ణి చూడడం. వీపు భాగంలో గూని వంగి ఉంది. మెడ సన్నగా ఉండి గుండెలకి అతుక్కుపోయి నట్టుంది. నల్లగా బొగ్గు రంగులో ఉన్న దేహం. గ్రహణం మొర్రెతో తొర్రపడ్డ నోరు. పరమ వికృతంగా ఉన్నాడు వాడు.

వాడిని చూడగానే పింకీగాడికి తాబేలు గుర్తు రావడం సమంజసమేనేమో అనిపించి నాకు నవ్వు ముంచుకొచ్చింది.

పింకీగాడి మాటలు వాడికి వినబడ్డట్టుగా ఉన్నాయ్. ఒకసారి వెనక్కి తిరిగి ఓ నవ్వు వెర్రిగా నవ్వేసి వెళ్ళిపోతున్నాడు.

"ఒర్నాయనో ఏం నవ్వురా బాబూ అది చిన్నపిల్లలు జడుసుకుంటారు. ఇంకెప్పుడూ నవ్వకు" వాడి వేపు చూస్తూ ఎగతాళిగా అరిచాను నేను.

వాడు మా వీధిలోనే రెండు మూడు ఇళ్ళల్లో కూలిపనికి చేరాడని తెలిసింది. ఆ రోజు నుండీ వాడి అసలు పేరు మరిచిపోయేం. మా అందరి నోళ్ళలో వాడు తాబేలుగాడు అయిపోయాడు.

పింకీగాడి స్నేహితులకీ, మా శ్రీమతి స్నేహితురాళ్ళకీ, నా మిత్రుడికీ, ఇరుగుపొరుగులకీ వాడికి మేం పెట్టిన పేరుని ప్రచారం చేసి మొత్తానికి వాడి అసలు పేరేంటో మరుగున పడిపోయేలా చేశాం.

ఇప్పుడు అందరూ వాడిని తాబేలుగాడనే పిలుస్తున్నారు.

వాడు చూసేందుకలా ఉంటాడుగానీ, పని విషయంలో మాత్రం రాక్షసుడని అందరూ పొగుడుతుంటారు. నీళ్ళు మొయ్యడం, బట్టలు ఉతకడం, బియ్యాన్ని మర పట్టించడం ఇలాంటి పనులన్నీ వాడు అవలీలగా చేస్తుంటాడు. వాళ్ళూ, వీళ్ళూ ఇచ్చిన తృణమో పణమో తీసుకొని వాడి గుడ్డి తల్లిని పోషిస్తుంటాడు.

ఒక రోజున ఉదయం నేనూ, శ్రీమతీ, పింకీగాడు ఇంటి ముందర గార్డెన్‌లో కూర్చుని టీ తాగుతూ కబుర్లు చెప్పుకొంటున్నాం. అంతలో తాబేలుగాడు ఇంటి ముందర నుండి వెళుతూ కనిపించాడు. వాడిని చూడగానే నాకు కాసేపు వాడితో ఆడుకోవాలనిపించింది.

"ఒరేయ్ తాబేలుగా ఇలా రారా" అంటూ కాస్త దర్పాన్ని ఒలికిస్తూ వాడిని కేకేశాను.

"సార్‌గారూ వొత్తన్నా" వాడు గేటు తీసుకు లోపలికొచ్చి "ఏటి సెయ్యాలో సెప్పండి సారూ" అన్నాడు చేతులు కట్టుకుని.

నేను వాడి ముఖమంతా పరిశీలనగా చూస్తూ నాలో నేను నవ్వుకొంటూ "అది కాదురా నీ ఫేస్‌కట్ ఇంత గ్లామరస్‌గా ఉంది కదా! శుభ్రంగా సినిమాల్లో ట్రై చెయ్యలేక పోయావా? చిరంజీవీ, నాగార్జునా వీళ్ళంతా వెనకబడిపోదురు" అన్నాను ఎగతాళిగా.

నా మాటలు వింటూ మురిసిపోయిన శ్రీమతి ముసిముసి నవ్వులు నవ్వుతోంది. పింకీగాడు ఇదంతా సినిమా చూసినట్టు చూస్తున్నాడు.

వాడు మాత్రం ఒక వెర్రి నవ్వు నవ్వి "ఆ ఏషాలన్నీ మీలాంటోళ్ళకి సారూ మాకెందుకు కూలినాకొడుకులకి" అన్నాడు.

వాడు నన్ను తిట్టాడో, పొగిడాడో అర్థం కాలేదు. అమాయకంగానే చురకేదో అంటించినట్లు మాత్రం అనిపించింది. అహం దెబ్బ తిన్నట్టు కనిపించకుండా "నిజంగానేరా నువ్వు ఊ అంటే నేను పూరీ జగన్నాథ్‌తోటో, తేజాతోటో మాట్లాడతాను మరి" అన్నాను మరోసారి వాడిని ఎగతాళి చేస్తూ.


"అబ్బ ఉండండి సారూ మీ ఏలాకోలం నాకవతల సాలా పనుంది" అన్నాడు వాడు జవాబుగా ఓ నవ్వు నవ్వుతూ.


నాకది "పనిలేని వెధవా" అని తిట్టినట్టు వినిపించింది.

"సరే ఫో ఫో" అన్నాను మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ. వాడు వెళ్ళిపోయాడు.

"ఏమండీ మనం బట్టలుతికేందుకు వీడిని పెట్టుకుందామా చాలా బాగా ఉతుకుతాడట. పైగా ఎంతిస్తే అంతే తీసుకుంటాడట చీప్ అండ్ బెస్ట్ మాట్లాడదామా" అంది శ్రీమతి.

"వీడా వీడు బట్టలుతికితే బట్టలు కూడా నల్లగా అయిపోతాయ్. వద్దొద్దు.. నేను వేరే




అమృతాంజన్
టింగిల్
గొంతుకి హాయినిచ్చే బిళ్ళలు
ఉండండి చల్లగా చల్లగా చల్లగా
AMRUTANJAN'S
TINGLE
LEMON MINT
THROAT LOZENGE
నిమ్మమింట్ సువాసన
50 పైసలు
మాత్రమే
3.1 గ్రా

ఎవరినైనా మాట్లాడతానులే" అన్నాను శ్రీమతితో.

అవును అంత అందవిహీనంగా ఉన్నవాడు చివరికి పనివాడైనాసరే నా ఇంట్లో ఉండడం నాకిష్టం లేదు మరి.

ఒక రోజు ఉదయాన్నే నేను జాగింగ్ నుండి తిరిగొస్తూ మా ఇంటికి నాలుగిళ్ళ అవతల ముగ్గుపెడుతున్న ఆమెని చూశాను. పరిగెత్తడం మరిచిపోయి రెప్పలార్పకుండా అలా చూస్తూనే ఉండిపోయాను.

"హమ్మో అమ్మాయేనా ఎల్లోరా శిల్పమా?" పాట తెలీకుండానే నా పెదాల వెనక సన్నగా కదలడం మొదలయింది.

వాహ్ ఇంత అందమా మొదటిసారి నేను చూడడం. ఆవిడ ముందు నా శ్రీమతి కూడా దిగదుడుపే అనిపించింది. ఆ క్షణం నుంచీ నేను ఆమెకి అభిమానిగా, ఆమె సౌందర్యానికి ఆరాధకుడిగా మారిపోయాను.

ప్రతిరోజూ జాగింగ్ చేస్తూ ఆమె దర్శనం కోసం అక్కడి వాకిలిలో వెదుక్కుంటాను. అప్పుడే పూసిన పువ్వులా అందంగా తాజాగా ముగ్గు వేసే ఆ ముగ్ధమోహన రూపాన్ని తనివి తీరా చూసుకుని తన్మయం చెందుతుంటాను.

ఆమె పట్టుచీర కట్టుకుని, పూల సజ్జ పట్టుకుని గుడికి వెళ్ళే దృశ్యం నాకో అద్భుత శృంగార కావ్యాన్ని ఆస్వాదిస్తున్న అనుభూతి నిస్తుంది.

తీరిక దొరికినప్పుడల్లా ఆమె దినచర్యనూ కదలికలనూ గమనిస్తూ ఆనందించడం అలవాటైపోయింది.

నా వైపు క్రీగంట చూస్తే చాలు అదే పది వేలు అనుకుంటూ ఆమెతో ఏదోలా పరిచయం పెంచుకొనేందుకు ప్రణాళికలు వేసుకుంటున్నాను.

ఆమెతో స్నేహం చెయ్యమని శ్రీమతిని అడిగాను, కానీ రెండు కత్తులు ఒక ఒరలో ఇమడవు కదా! ప్రయత్నం ఫలించలేదు.

ఆమె మాత్రం నా మానస సరోవరంలో ఊహ ప్రపంచంలో గంధర్వ కాంతలా వయ్యారాలొలకబోస్తూ షికార్లు చేస్తూనే ఉంది.

ఒక రోజున పది గంటల సమయంలో, ఒంట్లో కాస్త నలతగా ఉందని ఆఫీసుకు సెలవు పెట్టేసి, బాల్కనీలో కూర్చుని ఆమె ఇంటివైపు చూస్తున్నాను. ఏ క్షణంలోనైనా పైకి రాకపోతుందా అనేది నా ఆశ.

సభ్యత, సంస్కారం లాంటివన్నీ గాలికొదిలేసి ఇలా ఆమె కోసం ఎదురుచూపులు చూడటం భలే థ్రిల్లింగ్‌గా ఉంటుంది నాకు.

## 'జూలీ'పై దాడులు

నేహాధూపియా ఏమాత్రం ఒళ్ళు దాచుకోకుండా కష్టపడి నటించిన 'జూలీ' సినిమా చేసినప్పటి నుంచీ నేహాకి బెదిరింపు కాల్స్ వస్తున్నాయట. పండు ముదుసలికి సైతం తమ యవ్వన దశ గుర్తొచ్చేలా నటించిన జూలీకి హాలీవుడ్‌లో కూడా అవకాశాలొస్తున్నట్లు బోగట్టా! ఆ సినిమా చేయడానికి నేహా దాదాపు కోటి



రూపాయలు తీసుకుందని, తరువాత చేసే సినిమాలకి కూడా అదే రేంజిలో అడుగుతున్నట్లు సినీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

అలా ఆమె ఇంటి వైపు చూస్తుండగానే రయ్యిమంటూ ఒక పోలీసు జీపు దూసుకొచ్చి ఆ ఇంటి ముందు ఆగింది. అయిదారు మంది పోలీసువాళ్ళు చకచకా దిగి ఆ ఇంటి తలుపుల్ని బాదుతున్నారు.

కొన్ని క్షణాలు అసలు అక్కడేం జరుగుతోందో నాకు అర్థం కాలేదు. మరి కొద్ది సేపట్లోనే ఆ ఇంటి చుట్టూ జనం పోగయ్యారు.

మరో పది నిముషాల తర్వాత ఆ ఇంట్లోంచి ఆమె, మరో ఇద్దరు మగాళ్ళను నెట్టుకుంటూ పోలీసులు పైకి తీసుకొచ్చి జీపు ఎక్కించారు.

లీలగా విషయం అర్థమవుతోంది.

"అమ్మో ఎంత నంగనాచిదో చూడు. పతివ్రతలా ఫేమ్లీల మధ్యన ఇల్లు అద్దెకు తీసుకొని నేకంగా దుకాణమే పెట్టేసింది. హు" అంటూ మా ఇంటి ముందు నుండి తిట్టుకుంటూ వెళుతున్న ఆడవాళ్ళ మాటలు నా చెవుల్లో ఈటెల్లా దూరుతున్నాయి.

ఇన్నాళ్ళూ నేను అంతగా ఆరాధించిన ఆమె వేశ్య అన్న సంగతి నాకు నమ్మబుద్ధి కాలేదు. "మేడిపండు చూడ పద్యం మనసులో మెదులుతోంది.

అదే సమయంలో వివాహితుడినయ్యుండి, ఆరాధన పేరుతో నేను చేసింది మాత్రం "మానసిక వ్యభిచారం' కాదూ అన్న అపరాధ భావన మనసులో ఏదో మూల చేరి నిలదీస్తోంది.

నా ఆలోచనల్ని చీల్చుకుంటూ పోలీసు జీపు వేగంగా దూసుకుపోయింది మా ఇంటి ముందు నుండే.

ఈ షాక్ నుండి నేనింకా పూర్తిగా తేరుకోనే లేదు.


"ట్రింగ్"మంటూ టెలిఫోన్ మోగింది.

అది చేసింది పింకీగాడిని రోజూ తన ఆటోలో స్కూల్‌కి తీసుకెళ్ళే ఆటో డ్రైవర్. ఆటోకి ఏక్సిడెంట్ అయ్యింది. పింకీకి చిన్నచిన్న దెబ్బలు తగిలాయి, హాస్పిటల్‌కి రమ్మని ఆ ఫోన్ కాల్ సారాంశం.

హఠాత్తుగా ఈ వార్త వినేసరికి గుండె కొట్టుకొనే వేగం ఒక్కసారిగా పెరిగిపోయి, కాళ్ళు ఒణుకుతున్నాయి.

నిజంగా వాడి ప్రాణాలకు ప్రమాదమేమీ లేదనీ నిర్ధారించుకొని, కంగారు కంగారుగా హాస్పిటల్‌కు పరుగెత్తాను.

హాస్పిటల్ చేరేసరికి నొసటిమీద చిన్న బ్యాండ్ ఎయిడ్‌తో "నాన్నా" అంటూ ఎదురొచ్చిన పింకీగాడిని ఎత్తుకొని ముద్దులతో ముంచెత్తేశాను. ఏదో తెలీని ఒక అనుభూతి



# పుష్కరమాత

పవిత్ర కృష్ణానదీ తీరాన...
పుష్కరాల సంబరాలు ప్రారంభం..!
ముఖ్యనదులలో దేవతామూర్తులు
నివశించే శుభ సమయం....!!
పుణ్యవిధులను నిర్వర్తించె యాత్రీకులు..
పితృదేవతలు స్వీకరించె పిండ
ప్రదానాలు...!
ఏనాటి ఋణానుబంధమో ఈ
అనుబంధం..
కర్మాచరణమే నేటి మనందరి
కర్తవ్యం...!!
ధర్మశాస్త్రానుసారం నిర్వహించాలి
వైదిక కర్మలు..
తరతరాల సంతతిని అనుగ్రహించు
పుణ్యవిధులు..!
పుష్కర స్నానాలతో పులకించె భక్త జన
సందోహం..
దాన ధర్మాలను ఆచరించిన లభించు
కైవల్య పథం..!!
సార్ధత్రికోటి తీర్థ సహిత పవిత్ర
పుష్కరస్నానం..
తీర్థయాత్రికులకు సంప్రాప్తించు పుష్కర
పుణ్యఫలం..!
కృష్ణా 'పుష్కర మాత'కిదే
హృదయాభివందనం..
పురోహితుల శుభాశీర్వచనాలు సదా
చిరస్మరణీయం..!!
పుత్రులు సమర్పించు తిలసహిత
తర్పణాదులు..
పితృదేవతలకు లభించు ఉత్తమ
సద్గతులు..!!

*- తంగెళ్ల పాండురంగశర్మ*

గుండెల్లోంచి కళ్ళను తాకి ధారాపాతంగా కళ్ళంట నీటిని వర్షిస్తోంది. కాస్సేపటికి తేరుకొని అసలు ప్రమాదం ఎలా జరిగిందో వాకబు చేశాను.

మా ఇంటి దగ్గర్నుండి "పింకీ" స్కూలు సుమారు మూడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. రోజూ పింకీతో పాటు మరీ అర డజను మంది పిల్లలు ఆ ఆటోలో స్కూలుకు వెళ్ళి, సాయంత్రం తిరిగి వస్తుంటారు. దారి మధ్యలో ఒకచోట రైల్వే క్రాసింగ్ ఉంది.

ఒక్కొక్కసారి సిగ్నల్ ఇచ్చిన తర్వాత కూడా, రైలు వచ్చేందుకు ముందు దొరికే కొద్దిపాటి సమయాన్నీ ఎదురు చూపులతో గడపలేక ద్విచక్ర వాహనాలూ, ఆటోలు వంటివి రైలు గేటు పక్కనే సందులాంటి మరో చిన్న మార్గాన్ని ఏర్పాటు చేసుకుని, దాని గుండా దాటుతూ ఉంటాయి.

అది సరికాదని తెలిసినా అనేక తెలిసి చేసే తప్పులలో ఇది కూడా చేరిపోయింది.

ఈ రోజు ఎప్పటిలాగనే, పిల్లలతో ఉన్న ఆటోని ఆటో డ్రైవర్ ఆ సందు దారిలోనికి తీసుకొచ్చాడు.

సరిగ్గా పట్టా మీదికి వచ్చేసరికి, చెడిపోయిన ఆటో ఆగిపోయింది. ఒక పక్క నుండి రైలేమో వాయు వేగంతో దూసుకొచ్చేస్తోంది.

ఏం చెయ్యాలో పాలుపోక ఆటోలోంచి దూకి, డ్రైవర్ తన ప్రాణాలను కాపాడుకున్నాడు. క్షణంలో పసిపిల్లలు మొత్తం మాంసపు ముద్దలుగా మారిపోయుండేవారు.

జనమంతా సినిమాలో ఉత్కంఠభరిత సన్నివేశాన్ని చూస్తున్నట్లు చూస్తున్నారు.

సరిగ్గా అదే సమయంలో, ఏదో పని మీద అక్కడికి వచ్చిన తాబేలుగాడు ఈ దృశ్యాన్ని చూశాడు. వెంటనే ఆటోవైపు దూసుకుపోయి, శక్తినంతా కూడగట్టుకుని దాన్ని బలంగా పట్టాల ఆవలకి నెట్టేశాడు. అతి కష్టం మీద కదిలిన ఆటో రైలు గేటును అవతలివైపు గుద్దుకుని ఆగిపోయింది.

పిల్లలంతా చిన్నచిన్న దెబ్బలతో ప్రాణాపాయాన్ని తప్పించుకోగలిగారు.

కానీ, తాబేలుగాడు మాత్రం రైలుకి దొరికిపోయాడు. వాడిని ఈడ్చుకుంటూ రైలు దూసుకుపోతే క్షణాలలో మాంసం ముద్దగా మారి ఖండఖండాలుగా చెల్లాచెదురయి పోయింది వాడి దేహం.

ఈ విషయం వినేసరికి నా మనసంతా విషాదంతో నిండిపోయి పశ్చాత్తాప భావనతో దుఃఖం ముంచుకొచ్చింది.

నేను, అసహ్యించుకొంటూ, ఆట పట్టించిన తాబేలుగాడి బాహ్య రూపాన్ని మాత్రమే చూడగలిగాను.

ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పది మందిని కాపాడగలిగే వాడి ధైర్యం, త్యాగాల ముందు ఎంత సౌందర్యాన్ని కుప్ప పోసినా కురూపిలాగానే కనిపిస్తుంది.

అంతః సౌందర్యాన్ని అర్థం చేసుకొనేందుకు వివేకం కావాలి.

ఎదుటి వారిలో లోపాలను హేళన చేసి ఆనందాన్ని పొందే పైశాచిక వినోదం మనుష్యుల్ని మూర్ఖులుగా మార్చేస్తుంది.

నా దృష్టిలో ఒకప్పుడు పురుగు కంటే అల్పమయిన తాబేలుగాడు నాకు పుత్రభిక్షను ప్రసాదించి, త్యాగమూర్తిగా అవతరించాడు.

ఈ అపరాధ భావం నన్ను జీవితకాలం వెంటాడుతూనే ఉంటుంది.

అందం మీద నాకున్న భ్రమలు ఐస్ ముక్కల్లా కరిగిపోయాయి. సౌందర్యాన్ని ఆస్వాదించడం లేదు. అహంభావంతో ఇతరులను తృణీకరించడం వేరు.

అందం అనేదానికి అసలైన నిర్వచనం తెలుసుకోగలిగితే ప్రపంచంలో ప్రతీదీ అందంగానే కనిపిస్తుంది కదా?

ఇప్పుడు నా బెడ్‌రూమ్‌లో రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. "ఏ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఏ జాయ్ ఫర్ ఎవర్" అన్న కొటేషనులో "బ్యూటీ" అన్న పదం కింద ఒక అండర్‌లైనూ, పైన ఒక క్వశ్చన్ మార్కూ వెలిశాయి.

సుందరీమణి ఛాయాచిత్రం బదులు తాబేలుగాడి ఫోటో సహజ సుందరంగా భాసిల్లుతోంది.

జుత్తు తెల్లబడి, చర్మం ముడుతలు పడి, చెక్కిళ్ళు పీక్కుపోయి, కళ్ళు పూడుకుపోయి, పళ్ళు ఊడిపోయి, ఊతకర్ర పట్టుకు ఊగుతూ అందం మీది నా "భ్రమ" ఇంట్లోంచి గెంటేయబడింది. ❋